# స్టెప్స్... స్టెప్స్... స్టెప్స్

అది "హయ్యోరామా" స్టూడియో అక్కడ త్రైతక్కల్ మూవీస్ వారి "చిందురాముడు" షూటింగ్ జరుగుతుంది.

ఆ సినిమాని అందరూ కొత్త నటీనటుల్తో అబ్బారావు నిర్మిస్తున్నాడు. డైరెక్టర్ పళ్ళ పరమేశ్వర్రావు. ఒక పాటకి పిక్చరైజేషన్ జరుగుతుంది అక్కడ.

హీరో కుర్చీలో కూలబడిపోయి రొప్పుతున్నాడు. హీరోయిన్ పరిస్థిత కూడా అంతే. నిర్మాత వీళ్ళిద్దర్నీ చూసి గుండెలు బాదుకుని ఓ మూలనున్న కూజా ఎత్తి మంచినీళ్ళు గటగటా తాగేశాడు. డైరెక్టర్ పళ్ళ పరమేశ్వర్రావు లాల్చీజేబులోంచి అమృతాంజనం సీసా తీసి సీసాలో వేలు ముంచి ఇంత ముద్దతీసి నొసలుకేసి రుద్దుకున్నాడు. కెమేరామెన్ "ప్చ.... హు...." అంటూ తల అటూ ఇటూ అడ్డంగా విదిలించాడు.

"మళ్ళీ ఎందుకండీ ఆలశ్యం?.... ఇంకో టేక్ తీసుకుందాం...." అన్నాడు నిర్మాత అబ్బారావు.

"డాన్స్ డైరెక్టరెక్కడ?—" అన్నాడు డైరెక్టర్ పళ్ల పరమేశ్వర్రావు.

"ఆమూల స్థంబం దగ్గిరికెళ్ళాడు...." అన్నాడు కెమెరామేన్.

"బాదుకున్నది చాల్లే.... ఇంక రావయ్యా...." అంటూ రంకె వేశాడు పరమేశ్వర్రావు.

"స్థంబానికి తలబాదుకోవడం ఆపి నొసలుకి పట్టిన చెమటని తుడుచుకుని ఇవతలకు వచ్చాడు డాన్స్ డైరెక్టర్ నట్రాజ్.

"కాస్త స్టెప్సవీ జాగ్రత్తగా చూపించవయ్యా డాన్సు డైరెక్ట్రూ" అన్నాడు అబ్బారావు.

"ఇంకా అయాసంగా ఉందండి....మరో అయిదు నిముషాలు రెస్టు తీసుకుని గెంతుతే....సారీ అండీ....రెస్టు తీస్కుని స్టెప్స్‌వేస్తే బాగా వస్తుందేమో...." అన్నాడు హీరో.

నిర్మాత డైరెక్టర్ ముఖముఖాలు చూస్కున్నారు.

"ఈ లెక్కన ఓ పాటకి వారంరోజులు పడద్ది....స్టూడియో అద్దె ఎవరు కడ్తారయ్యా?" అన్నాడు నిర్మాత.

"స్టూడియోలో స్టెప్స్ వెయ్యడానికే రెస్టుకావాలంటే ఎలాగయ్యా? ....మనం ఇంకా పాట పల్లవి షూటింగ్‌లోనే ఉన్నాం....పాట మొదటి చరణం, రెండో చరణం, మూడో చరణం షూటింగ్‌లు ఔట్‌డోర్‌లో జరుపుతున్నాం; అక్కడ మండుటెండలో కొండలమీదా గుట్టలమీదా స్టెప్స్ వెయ్యాలి" అన్నాడు పళ్ళ పరమేశ్వర్రావు.

"సూడయ్యా....ఈయాళ పల్లవై పోవాల....రేపు నువ్వు మొదటి చరణానికి సిలకాకు పచ్చరంగు పేంటుమీదికి నీలంరంగు చొక్కా వేసుకుని పబ్లిక్ గార్డెన్‌లో స్టెప్స్‌వెయ్యాల...." అన్నాడు అబ్బారావు.

"చిలకాకు పచ్చరంగు పంట్లాం మీదికి నీలంరంగు చొక్కానా? ....ఆ డ్రెస్సు బావుంటుందాండీ....?" అన్నాడు హీరో ఆశ్చర్యంగా.

"ఎందుకు బావుండదూ?....బెమ్మాండంగా ఉంటుంది. మరి మన్ది కలర్ బొమ్మ కదయ్యా....అంతా రంగులు రంగులుగా అగపడాల.... అప్పుడె ఏపైంది. తరవాత రెండో చరణానికి ఎర్రపంట్లాం మీదికి పసువు చొక్కా వేస్కుని ఇందిరాపార్కులో స్టెప్స్‌వెయ్యాల....అఖరి చరణానికి వంగపండు రంగు పంట్లాము మీదికి ఆరెంజ్ కలర్ చొక్కా వేసుకుని కొండమీద స్టెప్స్ వెయ్యాల....తెల్సిందా?" అన్నాడు నిర్మాత అబ్బారావు.

తెల్సిందన్నట్టు హీరో తల ఊపి "దాహం వేస్తుంది....కాస్త కూల్ డ్రింక్ తెప్పిస్తారా?" అన్నాడు.


అబ్బారావు పళ్ళ పరమేశ్వర్రావూ మొహామొహాలు క్షణంపాటు చూస్కుని ఘొల్లుమని నవ్వారు.

"ఏందయ్యో.... మొదటి పిక్చర్‌తోనే పెద్ద హీరోనైపోయా అనుకుంటుండావా?.... బలేవోడివే....

"ఊ.... ఆలశ్యం అయిపోతుంది.... ఇంక రెడీ అవ్వండి.. అన్నాడు అబ్బారావు

"రెడీ.... లైట్స్ ఆన్.... సౌంగ్ కెమెరా రెడీ...." అంటూ చాడు అసిస్టెంట్ డైరెక్టరు.

లైట్లు వెలిగాయ్.... కెమేరామెన్ కెమేరాని రెడీగా పెట్టుకున్నా సాంగ్ వేశారు.




"మళ్ళీ ఓసారి ఎలా డాన్స్ చెయ్యాలో చూడండి...." అం న్నటరాజ్ తన అసిస్టెంటు లిల్లీని పిలిచాడు.

పాట మొదలైంది.

"చిలక కట్టిందిరో....హమ్మో....
చీర చిరిగిందిరో....హబ్బో....
రారా రారా బంగరు బావా
నువ్వే నువ్వే నువ్వే నా డింగరి బావా

"చిలక కొడ్తుందిలే....హబ్బో....
చీర చిరుగుతుందిలే....హమ్మో....
కొత్తచీర కొంటాలే మరదలు పిల్ల
నువ్వేలేకపోతే నా గుండేగులా"

పాట ఆగింది.

పై పల్లవికి నృత్య దర్శకుడు నట్రాజూ ఆతని అసిస్టెంటు స్టెప్స్ సి చూపించారు.

"అర్థం అయ్యిందా?" అన్నాడు డైరెక్టర్ పళ్ళ పరమేశ్వరరావు.

అర్థం అయ్యింది అన్నట్టు హీరో హీరోయిన్లు తల ఊగించారు.

"లైట్స్ ఆన్....కెమెరా రెండు సాంగ్ ....యాక్షన్...."

"చిలక కొట్టిందిరో.. హమ్మో...."చీర చిరిగిందికో....హబ్బో.."

హీరోయిన్ తన పార్టువరకూ స్టెప్స్ వేసింది.

కెమేరా హీరోవైపు తిరిగింది.

"చిలక కొడ్తుందిలే.... హబ్బో.... చీర చిరుగుతుందిలే.... మ్మో....

"కా.... ఠ్...."

డైరెక్టర్ పళ్ళ పరమేశ్వరరావు పెద్దగా రంకెవేశాడు.

నిర్మాత అబ్బారావు మళ్ళీ కూజా ఎత్తి గటగటా నీళ్ళు తాగాడు.

కెమేరామేన్ తల అడ్డంగా ఊగించి "హు.... ప్చ్....అన్నాడు.

నట్రాజు సంగతి చెప్పనక్కర్లేదు కదా.... మూలనున్న స్తంభానికి ళ్ళీ తన గోడుని చెప్పుకున్నాడు.

ఈ పరిస్థితి అక్కడ మూడు గంటల నుండీ కొనసాగుతుంది.

"ఏందయ్యో.... పాత యాక్టర్లయితే ఆళ్ళకి బోలెంత ఇచ్చుకోవా ని బోలెంత కర్సవుద్దని మిమ్మల్ని ఎట్టుకుంటే మీరు రీళ్ళటాగా తినేత్తే ట్టా.... దానిమీద ఎక్కువ కర్సయ్యేలాగుందే!!...." అన్నాడు అబ్బా వు గుండెలు బాదుకుంటూ.

మళ్ళీ అందరూ హీరోకి ఎక్స్‌ప్లెయిన్ చేసి షూటింగ్ స్టార్ట్ చేశారు.

పాట మొదలైంది.... హీరో వంతు వచ్చింది. హీరో స్టెప్ వేశాడు.

"కా........ హా........ ఁ...."

గట్టిగా అరుస్తూ పళ్ల పరమేశ్వరరావు ఇంత ముద్ద అమృతాంజన తీసి నొసలుకి రాసుకున్నాడు.

"లేకపోతే ఓ పంచెయ్యవయ్యా.... చిలక కొడ్తుందిలే.... హబ్ అన్నచోట హీరోయిన్ని ఓ తన్ను తన్ను. చీర చిరుగుతుందిలే అన దగ్గర్నుంచి నే చెప్పిన స్టెప్పే వెయ్యి.... అన్నాడు నట్రాజు.

ఎక్కడ తన్నాలండీ?...."

"ఏంటయ్యో.... నువ్వొట్టి అమాయకుడిలా ఉండావే.... తెలు సినిమాలు చూడవా ఏందీ?...." అన్నాడు అబ్బారావు.

"రావయ్యా.... ఎక్కడ తన్నాలో నే చెప్తాను...." పళ్ల పర శ్వర్రావు హీరోని దగ్గరికి పిలిచి చెవిలో ఏదో చెప్పాడు.

"హిహిహి...." అన్నాడు హీరో.

"ఏందయ్యో ఆ ఇకిలింపు.... అట్టా సిగ్గుపడమాకు.... తన్నెయ్.

హీరో తల ఊపాడు.

షూటింగ్ మళ్ళీ స్టార్టయింది.

"చిలక కొడ్తుందిలే.... హబ్బో...."

అందరూ ఆశ్చర్యంగా చూశారు.... హీరోయిన్ లేదక్కడ...

"కా.... ఁఁఁ...." పరమేశ్వర్రావు అరిచాడు.

"హీరోయిన్ ఏదబ్బా?...." అన్నాడు అబ్బారావు.

"ఇక్కడే ఉండాలి కదండీ...." అన్నాడు హీరో అయోమయం అవిడని మీరు చెప్పినట్టు తన్నాను కూడా...."

"హమ్మో.... నా హీరోయిన్ తల్లో...."

సెట్లోంచి బయటికి పరుగెత్తాడు అబ్బారావు. అతనెనకాల డా డైరెక్టర్ నట్రాజు కూడా పరుగెత్తాడు.

అయిదు నిముషాల తరువాత హీరోయిన్ని నట్రాజూ, అబ్బార మోసుకుని సెట్లోకి వచ్చారు.

సి.పి. బ్రౌన్ గ్రంథాలయం, క
ప్రవేశ సంఖ్య 27183
తేది

"సెట్లోంచి బయటికి ఎగిరిపడేలా మరీ అంత గట్టిగా తంతారటయ్యా
రైనా...." అంటూ కసురుకున్నాడు పళ్ల వరమేశ్వర్రావు.

"మరి అన్ని సినిమాల్లో డ్యూయేట్ పాడేప్పుడు హీరో హీరో
న్ని అలానే తంతాడు కదండీ!!" అన్నాడు కళ్లు పెద్దవి చేసి చూస్తూ
రో.

"ఇంకాస్త నెమ్మదిగా తన్ను...." అని ఎడ్వైజ్ ఇచ్చాడు పర
శ్వర్రావు

హీరోయిన్‌కి అందరూ కలిసి శుశ్రూషచేసి మళ్ళీ షూటింగ్
మలుబెట్టారు.

ఎంతచేసినా హీరోకి స్టెప్స్ కుదరడం లేదు.

"నీకంటే హీరోయిన్ నయంకదయ్యా...." అంటూ డాన్స్ డైరె
విసుకున్నాడు.

"హీరోయిన్ నాలాగా గెంత క్కర్లేదు కదండి.... చిలక కొట్టిం
అంటూ కాళ్లు ఎడంగా చాపి ముందుకీ వెనక్కీ ఊగడమే కదండీ....
గెత్తడాలూ, గెంతడాలూ అన్నీ హీరోకే" అంటూ ఏడుపు మొహం
డు. హీరో.

ఇలా లాభంలేదని హీరో కాళ్లకి ఉన్న షూస్ తీసేసి వాటిల్లో
మేకులూ, గులక రాళ్లూ వేసి "ఇప్పుడు షూస్ వేస్కుని స్టెప్స్
య్యవయ్యా" అన్నాడు నట్రాజు.

ఆ షూస్ తొడుక్కుని హీరో స్టెప్స్ వేశాడు, ఇదివరకు కంటే
నయం అనిపించింది. తరువాత హీరో తొడలకి బంకబంకగా జిగురు
స్టెప్స్ వేయించారు. ఇంకాస్త ఇంప్రూవ్‌మెంట్ కనిపించింది. హీరో
బు పూర్తి కిందికి రాకుండా చెంబుల్లో బంగాళాదుంపలు కట్టి చొక్కా
గేసి "ఇప్పుడు చంటిపిల్లాడికి ఐస్క్రీములూ, చాక్లెట్లూ ఇస్తే సంతో
ఎలా ఎగుర్తాడో ఎగిరి చూపించు" అన్నాడు డైరెక్టర్ పళ్ల
మేశ్వర్రావు.

హీరో వాళ్లు చెప్పినట్టే ఎగిరాడు హీరో.

అందరి ముఖాల్లో సంతృప్తి కనిపించింది.

"ఇంకాస్త పర్ఫెక్షన్ రావాలి" అన్నాడు పళ్ళ పరమేశ్వర్రావు.

నట్రాజు కాస్త ఆలోచించి 'ఆ తట్టింది....' అని హీరో వైపు తిరిగి "నువ్వెప్పుడైనా చూస్కోకుండా పేడతొక్కావనుకో.... అప్పు డెలా నడుస్తావ్?" అని అడిగాడు.

హీరో నడిచి చూపించాడు.

"వెరీ గుడ్.... అలా నడుస్తూ నడకవేగం పెంచి గెంతు...."

హీరో అలానే చేశాడు. అందరూ సంతోషంతో చప్పట్లు చరిచారు.

"ఓకే.... ఇప్పుడు చేసినవన్నీ ఒకసారి చెయ్యి సరిపోతుంది" అన్నాడు పళ్ళ పరమేశ్వర్రావు.

షూటింగ్ స్టార్ట్ అయ్యింది. షాట్ ఓ.కే. అయిపోయింది.

ఆ సినిమాలో పాటలన్నీ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నాయి.

సినిమా విడుదల అయిన తరువాత జనం "కొత్త కుర్రాడయినా స్టెప్స్ బాగావేసి చాలా చలాకీగా నటించాడు" అని మెచ్చుకున్నారు. సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ కొత్త హీరో సూపర్‌స్టార్ అయి కూర్చున్నాడు.

"అంటే సినిమాలో పాటలకు వేసే స్టెప్స్, షూస్‌లో మేకులు వేసుకుని, తొడలకి జిగురురాసుకుని, చెంకల్లో గుడ్డలు పెట్టుకుని, పేడని తొక్కి గంతులు వేస్తున్నట్టు ఉంటాయని మీ ఉద్దేశ్యమా?" అని మీరు నన్ను ప్రశ్నిస్తే నేను మాత్రం జవాబు చెప్పలేను.